విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

మహిళా మార్ట్‌ను సందర్శించిన తహశీల్దార్

విశాలాంధ్ర-టంగుటూరు: మండల కేంద్రమైన టంగుటూరు మసీద్ సెంటర్లో ద్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్‌ను స్థానిక తహశీల్దార్ కె సంజీవరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పి రత్నజ్యోతి మాట్లాడుతూ ఇక్కడ కొనుగోలు చేసే ప్రతి వస్తువుకు రేట్లు అనుకూలమైన రేట్లుగా ఉంటాయని, మహిళా మార్ట్‌లో అన్ని వస్తువులు దొరుకుతున్నాయని డీమార్ట్ కి వెళ్లాల్సిన పని లేదని ఆమె అభిప్రాయపడ్డారు. మహిళా మార్ట్‌కు బాగా ఆదాయం ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, పంచాయితీ కార్యదర్శి జగదీష్‌బాబు పాల్గొన్నారు.

జేసీబీ ఇసుక టిప్పర్ స్వాధీనం

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండలంలోని పోలవరం గ్రామ సమీపంలో ఉన్న చిలకలేరు వాగు వద్ద ఇసుకను అక్రమంగా ఎత్తుతున్న జెసిబి, ఇసుక తరలిస్తున్న టిప్పర్ను సోమవారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నట్లు దర్శి ఎస్ఈబీ ఎస్సై శ్రీధర్ బాబు చెప్పారు. ఇసుక టిప్పర్‌కు ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో పాటు ఇసుకను ఎత్తుతున్న జెసిబి ని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. జేసీబీకి రూ.50వేల జరిమానా, స్వాధీనం చేసుకున్న ఇసుక టిప్పరకు రూ.25వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

నిబద్ధతతో పని చేస్తే మన్ననలు

విశాలాంధ్ర-ముండ్లమూరు: ఉద్యోగ బాధ్యతల్లో ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పనిచేస్తే ప్రజా మన్ననలు పొందుతారని పాఠశాల హెచ్‌ఎం గోగుల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని బట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాల చైర్మన్ రాంబాబు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న చుక్కా ఏడుకొండలు సాధారణ బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లా అద్దంకి మండలం వెంపరాల పాఠశాలకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ ఉద్యోగ బాధ్యతలలో అంకితభావంతో పనిచేస్తే పది కాలాలపాటు మన్ననలు పొందుతారని అన్నారు. పదిమందికి విద్యాబుద్ధులు మంచిగా నేర్పినట్టైతే వారు జీవితంలో మంచి పౌరులుగా ఎదుగుతారన్నారు. చుక్కా ఏడుకొండలను పూలమాలతో దుశ్శాలువతో ఉపాధ్యాయులు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ప్రసాద్, కేకే కుమార్, ముద్దపాటి శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-వెలిగండ్ల: కొంతకాలంగా ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌కు గురైన పిఎన్వరం సాయి స్కూల్ అధినేత ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డిని జాల్లపాలెం టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన వెంకటయ్యను టిడిపి మండల నాయకులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనల ద్వారా బాధపడుతున్న వీరిద్దరూ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్‌రెడ్డి మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు మోటాటి సుబ్బారెడ్డి పెద్దన్నపూడి సాల్మన్ రాజ్ కేసర రమణారెడ్డి తేట్ల నారాయణ కట్టుకూరి కాజా సైరుద్దీన్ మల్లెల అంకయ్య జడ్సన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవో2గా ఇందిరాప్రసాద్

విశాలాంధ్ర-పుల్లలచెరువు: మండల విద్యాశాఖాధికారి-2గా ఇందిరా ప్రసాద్‌ను నియమించారు. ఈమె ఎర్రగొండపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంఈవో గా ఇక్కడకు బదిలీ చేశారు. ఈమె ఎంఈవో కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంఈవో శామ్యూల్ జాన్, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. ఉపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది ఎంఈవో ఇందిరాప్రసాద్‌ను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషిచేస్తానని ఆమె తెలిపారు.

బీఎల్‌ఓల సమాచారం అందజేత

విశాలాంధ్ర-వెలిగండ్ల: కనిగిరి నియోజకవర్గం బిఎల్‌ఓల సమాచారాన్ని కనిగిరి తాసిల్దార్ పుల్లారావుకు టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ దొడ్డ వెంకటసుబ్బారెడ్డితో కలిసి వెలిగండ్ల మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో టీడీపీకి సంబంధించిన బిఎల్‌ఓల సమాచారాన్ని ఎమ్మార్వోకి అందజేశామని, తద్వారా వారు సమాచారాన్ని స్వీకరించి పూర్తిస్థాయిలో బూతు స్థాయిలో పరిస్థితులను తెలుసుకుంటారని తెలిపారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలకు పెంచాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు: వికలాంగుల పెన్షన్ 3 వేల నుండి 6 వేల రూపాయలు పెంచాలని విహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు దొరడ్ల ఏసోబు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకై వికలాంగులు మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏసోబు మాట్లాడుతూ, రాజ్యాధికారంలో భాగస్వాములను చేయా లని, బ్యాక్‌లాగ్ పోస్టుల్లో రోస్టర్ పాయింట్లను 10కి మార్చాలని,అర్హులైన వారికి 35 కేజీల అంత్యోదయకార్డులు మంజూరు చేయాలా ని,బంజరుభూమి పంపిణీలో విక లాంగులను తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దాసుకు వినతిపత్రం అందజేశారు.

లక్ష చెక్కు అందుకున్న వెంకటేష్

విశాలాంధ్ర-పుల్లలచెరువు: మండలంలోని అక్కపాలెం గ్రామానికి చెందిన జక్కే శ్రీను కుమారుడు వెంకటేష్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేతులమీదుగా లక్ష రూపాయల చెక్కు, గోల్డ్ మెడల్‌ను మంగళవారం అందుకున్నాడు. పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలోని గిరిజన పాఠశాలలో 10వ తరగతిలో వెంకటేష్ 583 మార్కులు సాధించి రాష్ట్రంలో ప్రధమ స్థానంలో నిలిచాడు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలలో భాగంగా ముఖ్యమంత్రి చేతులమీదుగా లక్ష చెక్కు, గోల్డ్‌మెడల్ అందుకున్నాడు. రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించి గోల్డ్‌మెడల్ సాధించిన వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

పెంచిన విద్యుత్ చార్జీలు రద్దుచేయాలి

సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు: పెంచిన విద్యుత్ చార్జీలు రద్దుచేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈనెల 24న సీపీఐ ఆఫీసు మల్లయ్య లింగంభవనంలో అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి తెలిపారు. మంగళవారం మల్లయ్యలింగం భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలమీద కక్ష్య కట్టినట్లుగా ఒక దాని తర్వాత ఒకటి ధరలు పెంచుతు 2020విద్యుత్ సంస్కరణలు బూచి చూపుతూ ట్రూఆప్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, సర్దుబాటు చార్జీలు 7సార్లు పెంచటం జరిగిందన్నారు. ప్రజలు పెంచిన ఛార్జీలు మొయలేం మొర్రో అంటుంటే గొరుచుట్టుమీద రోకటి పోటు చందంగా స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రతిమీటర్‌కు 37 వేల రూపాయలు ప్రజల నుండి దోచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని దుయ్యబట్టారు. పెంచిన విద్యుత్ చార్జీలు రద్దయ్యే వరకు, స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ఉపసంహరించుకొనే వరకు జరిగే విద్యుత్ ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు ప్రభుత్వ విద్యుత్ ఛార్జీల దోపిడి అడ్డుకోవాలన్నారు. శనివారం జరిగే అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, యస్ డి సర్దార్, ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, కల్లూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

సాధికారత కోసమే సింగిల్ మేజర్ డిగ్రీ

విశాలాంధ్ర- మార్కాపురం: విద్యలో సాధికారత సాధించే దిశగా నూతన విద్యా విధానం 2020 అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 2023-2024 విద్యా సంవత్సరం నుంచి డిగ్రీలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానాన్ని ప్రవేశ పెట్టిందని శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. ఈ మేరకు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వారి సూచనలను అనుసరిస్తూ మంగళవారం మార్కాపురం శ్రీసాధన డిగ్రీ కళాశాలలో నూతన విద్యా విధానంలో సింగిల్ మేజర్ సబ్జెక్ట్ విధానం, డిగ్రీ ఆనర్స్ కోర్సులు, మైనర్, మల్టీ డిసిప్లినరీ సబ్జెక్టులు, స్కిల్ ఎన్హాన్స్ సబ్జెక్టులు, ఇంటర్న్‌షిప్స్, ప్రాజెక్ట్ వర్క్స్, క్రెడిట్ పాయింట్స్ విధానం మొదలైనవి సమగ్రంగా పవర్ పాయింట్ విధానంలో వివరించారు. ఈ అవగాహన సదస్సుకు ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్ కుమార్ కోర్స్ విధి విధానాలు వివరించారు. కీలక సలహాలతో విద్యావృద్ధికి వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న వర్సిటీ అధికారులకు ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలిపారు.

వికలాంగుల పెన్షన్ రూ.6వేలు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం: వికలాంగులకు రూ.6000ల పెన్షన్ పెంచాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య డిమాండ్ చేశారు. మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు రెండు తెలుగు రాష్ట్రాల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలలో భాగంగా యర్రగొండపాలెం లో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు వీఎచ్‌పిస్ నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి. పెద్ద పాలంకయ్య అధ్యక్షత వహించారు. వివెచ్ పిఎస్ నాయకులు కె. కోటేశ్వరావు, కె.శ్రీనివాసరావు, ఎమ్.నాగయ్య, ఎస్కే ఖాసిం, ఎ.శ్రీను, ఎమ్.చంటి, కె.వెంకట నరసమ్మ, జి.తిరుపతమ్మ, జి.బాదరయ్య తదితర వికలాంగు లు పాల్గొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ వి.విజయభాస్కర్ కు అందజేశారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం రైతుల బోర్లకు స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని వ్యతిరేకంగా ఈ నెల 22వ తేదీన అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో జరుగుతుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు సంవత్సరాల కాలంలో గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో విద్యుత్ చార్జీలు ఎనిమిది సార్లు పెంచితే సామాన్య ప్రజలు ఎలా బతకాలి అని ఆయన ప్రశ్నించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె వి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మేడబలిమి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణ, టీడీపీ పట్టణ అధ్యక్షులు షేక్ మాబువలి, సీపీఐ త్రిపురాంతకం మండలం కార్యదర్శి బాణాల రామయ్య,. వెంకట శివయ్య, యోగయ్య పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి మంచి చేయాలన్నదే ధ్యేయం

విశాలాంధ్ర-కనిగిరి: ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులందరు సంతృప్తికరంగా సంతోషంగా ఉన్నారని తెలిపారు. మంగళవారం వైయస్సార్ భవన్‌లో అధికారుల, ఉద్యోగులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేబినెట్ నిర్ణయాలని 60 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఉద్యోగికి ప్రభుత్వానికి జగనన్న మంచి చేశారని భవిష్యత్తులో చెప్పుకోవాలని జగనన్న కోరిక అని అన్నారు. ఉద్యోగులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, ఏపీ ఎన్జీవో ఉద్యోగుల సంఘం నాయకులు రమణారెడ్డి, తహశీల్దార్ పుల్లారావు, ఏడీ ఏ వెంకటరమణ, రహిమాన్, వెంకటరెడ్డి, ఎంఈఓ నారాయణ ,ప్రసాద్ రావు, ఇంకొల్లు వెంకటేశ్వర్లు, పార్వతి,ఖాదరబాషా, అగ్రికల్చర్ యూనియన్ పంచాయతీ సెక్రటరీ, మెడికల్ హెల్త్ యూనియన్, ఐసిడి ఎస్, సచివాలయం ఉద్యోగులు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి,సల్మాన్ రాజు, సంగు సుబ్బారెడ్డి, జిలాని,వేల్పుల వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీనివాసులు, దాసరి మురళి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష పథకం ట్రైనింగ్‌లో తహశీల్దార్

విశాలాంధ్ర-పెద్దారవీడు: మండలంలోని బోయదగుంపుల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష ప్రోగ్రాం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం గురించి గ్రామ సచివాలయ సిబ్బందికి వివరించారు. మండల తహసీల్దార్ కృష్ణారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రాజేష్, ఇఓఆర్‌డి పూసల బాలకోటయ్య, గ్రామ సర్పంచి బలుసుపాటి నాగరాజు, మండల సచివాలయాల కన్వీనరు ఏరువా వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ ఏరువా పాపిరెడ్డి, వైడిపాడు, రేగుమనపల్లి,చట్లమెట్ల సచివాలయ సిబ్బంది, సచివాలయం కన్వీనర్లు గృహసారథులు మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

మట్టినమూనాల సేకరణ

విశాలాంధ్ర- పెద్దారవీడు: మండల వ్యవసాయ అధికారిణి టూర్ డైరీలో భాగంగా మండలంలోని గొబ్బూరు రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రస్తుతం జరుగుతున్నటువంటి మట్టి నమూనా సేకరణకు రైతు భరోసా కేంద్ర సిబ్బందితో పాటు పొలంకి వెళ్ళారు. అక్కడ రైతులతో మాట్లాడారు. పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి, రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పది విద్యార్థులకు నగదు బహుకరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల: పదోతరగతిలో పరీక్షల్లో మొగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి హరికృష్ణ, ప్రహల్లాదరెడ్డి 586 సాధించినందున జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తాతపూడి దేవ సహాయం మొదటి బహుమతిగా ఇద్దరికీ 14 వేల రూపాయలు ద్వితీయ, తృతీయ బహుమతులుగా 5000 మూడువేల రూపాయలు అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాల కొండారెడ్డి ఆధ్వర్యంలో జెడ్పిటిసి గుంటక తిరపతి రెడ్డి దేవ సహాయాన్ని సన్మానించారు ఎంపీడీవో తాతపూడి సుకుమార్ ఎంఈఓ దాసు ప్రసాద్, నాగూర్ యాదవ్, వైసీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాల అవార్డు ప్రదానం

విశాలాంధ్ర-వెలిగండ్ల: జగనన్న ఆణిముత్యాలలో భాగంగా 10వ తరగతి ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, సర్పంచి తాతపూడి సురేష్ బాబు చేతుల అవార్డుల ప్రదానం చేశారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులు చక్కని మార్కులతో పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని తేనెతోపాటు వారి తల్లిదండ్రులు కూడా చదువులో ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులు తెలియజేస్తున్నారన్నారు. హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేషనల్ యోగ ఒలంపియాడ్‌కు ఏకలవ్య విద్యార్థిని

విశాలాంధ్ర- పెద్దదోర్నాల: నేషనల్ యోగ ఒలంపియాడ్ 2023కు దోర్నాల మండలం తిమ్మాపురం గ్రామం వల్ల ఏకలవ్య మోడల్ స్కూల్ విద్యార్థిని కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శామ్యూల్ జాబ్ తెలిపారు. 18వ తేదిన భోపాల్, మధ్యప్రదేశ్‌లో జరిగిన ఒలంపియాడ్‌లో గిరిజన శాఖ, దేశం తరపున దోర్నాల మండలంలోని తిమ్మాపురంలో గల ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థిని కే అమృతవర్షిని, కాంస్య పతకం సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది అభినందనలు వ్యక్తం చేశారు.

జగనన్న సురక్షపై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సురక్షితం అనే కార్యక్రమం పై వాలంటీర్లకు సచివాలయం సిబ్బందికి ఎంపీడీఓ ఎన్ విజయ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దోర్నాల పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, నల్లగుంట్ల పంచాయతీ కార్యదర్శి రంగయ్య, మరియు పంచాయతీ కార్యదర్శులు,సునీత, అంజనీ కుమార్, సంధ్యారాణి, ఆయా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India

ఖాజాగూడ బ్రాంచ్
ప్లాట్ నెం.6 నుండి 11, గ్రౌండ్ ఫ్లోర్, సెనెర్జీ కంప్యూటర్స్, శేరిలింగంపల్లి, తెలంగాణ- 500098.

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ వారికి: 1) రుణగ్రహీత/లు : (ఎ) శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి తండ్రి చింతంరెడ్డి వెంకట్ రెడ్డి, ఫ్లాట్ నెం.201, సువర్ణజయ లక్ష్మీ ప్రైడ్, బాచుపల్లి (గ్రామం & పంచాయతీ) మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ- 500090 & శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి తండ్రి చింతంరెడ్డి వెంకట్ రెడ్డి, పెదరికట్ల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్- 523245, (బి) శ్రీమతి సానికొమ్ము కాశీప్రియాంక భర్త శ్రీ చింతం రెడ్డి రమణారెడ్డి, ఫ్లాట్ నెం.3-2, ఇం.నెం.1-2-39/ఎల్/55, శ్రీనివాస రెసిడెన్సీ, లేక్ వ్యూ కాలనీ, నిజాంపేట్, తెలంగాణ- 500090 & శ్రీమతి సానికొమ్ము కాశీప్రియాంక తండ్రి శ్రీ సానికొమ్ము రామాంజనేయ రెడ్డి, ఇం.నెం.10-4-80/డి/1/566/ఎ, అడ్డగుట్ట, సికింద్రాబాద్, తెలంగాణ- 500025.

సర్/ మేడం,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు.
మీరు అనగా శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి మా ఖాజాగూడ బ్రాంచ్ నుండి దిగువ తెలిపిన రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు/ వాయిదాలు/ వడ్డీ తిరిగి చెల్లించుటలో/ ఖాతాను సక్రమంగా నిర్వహించుటలో విఫలమైనారు మరియు అందువలన ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ నిబంధనల ప్రకారం ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా/లను 06.05.2023 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినవి. కావున తేది: 16.05.2023 నాటికి మీ ఖాతా/లలో రూ. 25,81,364.84 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల అరవై నాలుగు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) రావలసిన బకాయిగా ఉన్నాయి.
పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీలోని శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి నుండి బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తాలు దిగువ తెలిపిన విధంగా ఉన్నవి.

సదుపాయ స్వభావము	ఎన్‌పిఏ తేది అనగా 06.05.2023 నాటికి బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం	06.05.2023 నుండి 16.05.2023 వరకు లెక్కించని వడ్డీ	అపరాధ వడ్డీ (సింపుల్)	బ్యాంక్ ఖర్చుచేసిన వ్యయం/ ఛార్జీలు	మొత్తం బకాయిలు
HLGEN	25,19,956.80	61,408.04	0.00	0.00	25,81,364.84
మొత్తం బకాయిలు					25,81,364.84

బకాయిలు లేదా బ్యాంక్‌కు రావలసిన నగదు తిరిగి చెల్లింపు కొరకు సెక్యూర్‌గా శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి వారు డాక్యుమెంట్‌లను తేది: 08.07.2019న అమలుచేసినారు మరియు దిగువ తెలిపిన విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించబడింది.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరణ :
తెలంగాణ, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం, బాచుపల్లి గ్రామం & గ్రామపంచాయతీలోని సర్వే నెం.13ఎ, 13బి మరియు 14బి లోని ప్లాట్ నెం.04 పై (మొత్తం 500 చ.గ.లకు గాను) 27 చ.గ.ల అవిభాజ్యవాటాగా గల భూమితో 80 చ.అ.ల కారు పార్కింగ్ ఏరియాతో మరియు 1175 చ.అ.ల (కామన్ ఏరియా కలుపుకొని) నిర్మించిన సువర్ణ జయలక్ష్మీ ప్రైడ్ లోని (2వ అంతస్తులో) సగంపూర్తయిన ఫ్లాట్ నెం.201 యావదాస్తి. శ్రీ చింతంరెడ్డి రమణారెడ్డి కు చెందియున్నది. భూమి సరిహద్దులు: ఉత్తరం: 60' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఖాళీ ప్రదేశం, తూర్పు: ప్లాట్ నెం.05, పడమర: ప్లాట్ నెం.03ఎ. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం మరియు కారిడార్, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీచే అమలు చేయబడిన రుణపత్రముల నియమ నిబంధనల ప్రకారం రూ. 25,81,364.84 (రూపాయలు ఇరవై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల మూడు వందల అరవై నాలుగు మరియు పైసలు ఎనభై నాలుగు మాత్రమే) మరియు అంగీకరించిన రేటు ప్రకారం తదుపరి వడ్డీ & ఛార్జీలతో ఈ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ, మీ బకాయిలను విడిపించుకోవలసిందిగా కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టం క్రింద హక్కులలో ఏదేని లేదా అన్ని హక్కులను వినియోగించుకోవడం ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలను అమలు చేయుటకు మేము ముందుకు సాగెదము.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్‌వారి సమ్మతి లేకుండా పైన సెక్యూరిటీలను విక్రయించుట లేదా వ్యవహరించుట నుండి మీరు నిరోధించబడినారు/నిషేధించబడినారు.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 16.05.2023, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జగనన్న సురక్ష పథకంపై అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన జగనన్న సురక్ష పథకంపై వలంటీర్లకు సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించినట్లు జగనన్న సురక్ష పథకం టీం అధికారి మహమ్మద్ నయీమ్ అహ్మద్ తెలిపారు. మండలంలోని వేముల, పెదవులగల్లు, పులిపాడు, వేముల బండ సచివాలయాలలో మంగళవారం వాలంటరీ లు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి కొత్త పథకాలు కావలసినవారు దరఖాస్తు చేసుకునేవారు డాక్యుమెంట్లను పూర్తిచేసి వాలంటీర్లు సచివాలయ లాగిన్‌లో డిజిటల్ అసిస్టెంట్ లాగిన్‌లో అప్లోడ్ చేసుకోవాలన్నారు. అప్లోడ్ చేసిన వివరాలను సంబంధిత కార్యాలయానికి ఆన్లైన్లో పంపించాలన్నారు. ఇన్చార్జి ఈవోపీఆర్డి ఐ రాజశేఖర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు వి శ్రీనివాసరావు, రాజరాజేశ్వరి, సమీర్ పాల్గొన్నారు.

అత్యధిక మార్కులు సాధించిన ప్రత్యూషకు సన్మానం

విశాలాంధ్ర-కోమరోలు: కొమరోలు మండలం వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో తాటిచెర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి ప్రత్యూషను మంగళవారం గిద్దలూరు వాసవి క్లబ్ రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషు కుమార్ బాదం గోపాల్ సర్పంచ్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ గిద్దలూరు రీజినల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తన తల్లిదండ్రుల కష్టాన్ని ఇష్టంగా చదివితే అత్యధిక మార్కులు సాధిస్తారు అన్నారు అలాగే ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో ఒక లక్ష్యంతో చదవి లక్ష్యం సాధించిన తరువాత తమ గ్రామం పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి అని అన్నారు. శేగు సాత్విక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్షలు ఆధారంగా పంటలు వేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు: రైతులు తమ భూములలో నాలుగు పక్కల మట్టిని తీసుకొని మట్టి నమూనా పరీక్షలు ఆధారంగా పంటలు వేసుకున్నట్లయితే అధిక ఫల సాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. మండలంలోని నూజిలపల్లి ఆర్బికే కేంద్రం లో మంగళవారం రైతులకు మట్టి నమూనా పరీక్షల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు వేసే ముందు భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా పంటలు వేసుకున్నట్లయితే అధిక ఫల సాయం పొందవచ్చు అన్నారు. కౌలు రైతులు కౌలు రైతు గుర్తింపు కార్డు(సీసీఆర్సి) రెవిన్యూ వీఆర్వో ద్వారా గుర్తింపు కార్డు పొందాలన్నారు. కౌలు రైతు కార్డు ఉన్నట్లయితే భూయజమానులతో పాటు కౌలు రైతులకు కూడా పంట నష్ట పరిహారానికి అర్హులవుతారు అన్నారు. మీ గ్రామాల్లో ఉన్న విఏఏల దగ్గరకు వెళ్లి సచివాలయాల్లో ఉన్న వీఆర్వో ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డుకు దరఖాస్తు చేసుకొని కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ ఆనంద్ కుమార్, బాల వెంకటయ్య, వినోద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓలకు సన్మానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల: కొనకనమిట్ల మండల ఎంఈఓ-2గా బాధ్యతలు చేపట్టిన బరిగే నరసింహారావును ఎంఈఓ 1 ఎస్ కే దాంగే షరీఫ్‌లను మంగళవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మండల యుటిఎఫ్ నాయకులు పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పాఠశాలల సమస్యలపై చర్చించారు అనంతరం ఎంఈఓ 1 దాంగే షరీఫ్ నూతనంగా బాధ్యతలు చేపట్టినఎంఈఓ 2 నరసింహారావుకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎస్.కె అబ్దుల్ హై మండల యూటీఎఫ్ అధ్యక్షులు బొజ్జ కృపారావు, సహాధ్యక్షురాలు శివ నాగజ్యోతి, గోనె శ్రీనివాసులు కోశాధికారి హరిబాబు, ఏపి పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం గాయం కాశిరెడ్డి, డాక్టర్ షేక్ గుంటూరు మస్తాన్ కోటయ్య సుబ్బారావు టీ ఐజక్ బాబు పలు పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఆర్సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి పుర పాలక సంఘం పరిధి నందు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వార్డు సచివాలయ సెక్రటరీలకు, వాలంటీర్లకు, కౌన్సిలర్లకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్దిదారుల అవసరమయ్యే ధృవ పత్రములు మంజూరు చేయవలసిన ఆవశ్యకత కమిషనర్ డివిఎస్ నారాయణరావు వివరించారు. సచివాలయ సెక్రటరీలు, వలంటీర్లు, ప్రజాప్రతినిధులు అందరు సమన్వయంతో, సహకారంతో కార్యక్రమాన్ని జయప్రదం చేయలని కోరారు. మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు, తమ్మనేని సుజాత, రామనబోయిన ప్రశాంతి, వేల్పుల వెంకటేశ్వర్లు, నక్కా ఉమ, దేవరాజ్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలో ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా హనుమంతునిపాడు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: జిల్లాలోని హనుమంతునిపాడు ఎస్సై కృష్ణపావనికి అరుదైన అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హెూం శాఖ ఏటా దేశంలోనే ప్రజలకు అత్యుత్తమమైన ప్రజలకు మెరుగైన సేవలు అందించే పోలీస్ స్టేషన్లను వివిధ అంశలలో గుర్తించి వాటిని అత్యుత్తమ పోలీస్ స్టేషన్లుగా ప్రకటించి ప్రశంసిస్తున్నదిలో భాగంగా 2022 సంవత్సరానికి గాను ప్రకాశం జిల్లాలోని కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ గా ఎంపిక చేస్తూ కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర హెూంశాఖ అందించిన సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీను సోమవారం డీజీపీ కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ సమక్షంలో హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై జి.కృష్ణపావని పోలీస్ సిబ్బంది అందుకున్నారు. ఈ అవార్డుతో జిల్లా ఎస్పీకి రూ.25 వేలు, ఎస్సైకు రూ.10 వేలు నగదు బహుమతిని డీజీపీ అందజేశారు.

ఓటర్ల జాబితా సవరణపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు: ఓటర్ల జాబితా సవరణపై బూత్ లెవెల్ ఆఫీసర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎంవిఎస్ లోకేశ్వరరావు అన్నారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోలు, బూతు లెవల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూ గ్రామాల వారీగా ప్రతి పోలింగ్ స్టేషన్లో డూప్లికేట్ ఓటర్లు, వంద సంవత్సరాలు పైబడిన ఓటర్లు, ఒకే ఇంటి నెంబర్‌తో ఉన్న ఓటర్లు ఎక్కువమంది ఉండకూడదని లోకేశ్వరరావు అన్నారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు కల్పించాలన్నారు. చనిపోయిన ఓటర్ల వివరాలను సరైన ఆధారాలతో తొలగిం చాలన్నారు. ఓటరు కార్డులో ఫోటో సరిగా లేకపోతే సరిచేయాలన్నారు. ల్యాండ్ సర్వే డిప్యూటీ తహసిల్దార్ టీ రవికాంత్, డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, దేవ కాంత్, వీఆర్వోలు బూత్ లెవెల్‌ఆఫీసర్లు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాల తొలగింపు

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి పట్టణంలోని తీగలగొందిలో సైడ్ కాలువలపై నిర్మించిన అక్రమ కట్టడాలను కమి షనర్ డివిఎస్ నారా యణరావు మంగళ వారం సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణ రావు మాట్లాడుతూ సైడ్ కాలువలపై దుకాణాల యజమానులు నిర్మా ణాలు చేపట్టడం ద్వారా మురికి నీరు పారే సౌకర్యం లేక దుర్గంధం వెదజల్లి రోడ్లపైకి మురికి నీరు పారుతుందన్నారు. సైడ్ కలవలపై నిర్మా ణాలు చేపట్టరాదని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. తొలగించిన అక్రమ కట్టడాల రాళ్లను మున్సిపాలిటీ ట్రాక్టర్ తో తరలిం చారు. మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాలకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర-పామూరు: 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన జగనన్న ఆణి ముత్యాలకు మంగళ వారం పాఠశాలలో జరిగిన కార్యక్ర మంలో బహుమతులు అం దజేశారు. ప్రథమ బహు మతులు టి హర్షా నిఖిల్ 566 మార్కులు. షేక్ షాహిద్ వలి 566. ద్వితీయ బహుమతులుగా డి. విష్ణు 555. వి విష్ణు 555. తృతీయ బహుమతిగా షేక్ వసీం 544. మార్కులు సాధించిన జగనన్న అన్ని ముత్యాలను శాలువాలతో సన్మా నించి డిక్షనరీలను అందజేశారు. ఎంఈఓ సంజీవి, ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు. ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, రవీంద్రనాథ్ భోగేశ్వం ౼రావు, సుధాకర్, బసవేశ్వరరావు, మితికల నారాయణ పాల్గొన్నారు.

ఐద్వా కార్యదర్శికి మాతృవియోగం

విశాలాంధ్ర-పీసీపల్లి: మండలంలోని వెంగ ళాయపల్లి గ్రామానికి చెందిన ఒంగోలు నగరం ఐద్వా కార్యదర్శి ఆదిలక్ష్మి తల్లి కరణం వరమ్మ గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలలో అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. మృతురాలకు భర్త చంద్రయ్య నలుగురు కుమార్తెలు ఉన్నారు. వీరిలో రెండో కుమార్తె ఆదిలక్ష్మి భర్త రమేష్ ఒంగోలు నగర సీపీఎం పార్టీ కార్యదర్శిగా ఉన్నారు. సీపీఎం జిల్లా నాయకులు జీవీ కొండారెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి కె రమాదేవి, రాజేశ్వరి సంతాపం తెలిపి కుటుంబాన్ని సానుభూతి తెలియజేశారు.

ఓటర్ల జాబితా సవరణలపై రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు: 2024లో సాధారణ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఓటర్ల జాబితా పై సవరణలకు అవకాశం ఇచ్చినట్లు దర్శి ఎలక్టోరల్ డివిజన్ అధికారి ఎంవీఎస్ లోకేష్ అన్నారు. తాళ్లూరులోని తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటర్ల జాబితా సవరణపై రివ్యూ సమావేశం నిర్వహించారు. మండల తహసీల్దార్ కె.వి.ప్రసాద్, సూపర్వైజర్లు, బూతు లెవల్ అధికారులు ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక పంపిణీ

విశాలాంధ్ర-కంభం: కంభం పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కందులా పురం నందు మంగళవారం మండల పరిషత్ అధ్యక్షురాలు చెగిరెడ్డి తులసమ్మ మరియు గ్రామ సర్పంచ్ బి.రజిని ముఖ్య అతిథులుగా పాల్గొని జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టెం నాగరాజు ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమం అనంతరం మండల పరిషత్ అధ్యక్షురాలు తులసమ్మ మరియు గ్రామ సర్పంచ్ రజినిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చెగిరెడ్డి ఓబుల్ రెడ్డి, కృపామృత విద్యాసంస్థల అధినేత సూర్య ప్రకాష్, విద్యా కమిటీ చైర్మన్ షాహినా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పులి జాడ కొరకు కెమెరాల ఏర్పాటు

విశాలాంధ్ర-అర్ధవీడు: మండలంలోని చింతమల్లెల పాడు గ్రామ సమీపంలోని ఎర్ర కుంట వద్ద పులి సంచరిస్తుం దన్న విషయం తెలిసిందే. మంగళవారం ఫారెస్ట్ అధికారి డిఆర్ఓ శ్రీనివాసరావు గ్రామ స్థల సమాచారం మేరకు పులి సంచరిస్తున్న ప్రదేశాలల్లో ఐదు ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాహం తీర్చుకోవడానికి పులి అటువైపు వచ్చిందని గ్రామస్థులు భయపడాల్సిన అవసరం లేదని అయన తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు రూ.10లక్షల బీమా

విశాలాంధ్ర-ఒంగోలు: అర్హులైన ఎస్సీ,ఎస్టీ జర్నలిస్టులకు రూ.10లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఒ వసంత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగరంలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 30వ తేదీలోపు జర్నలిస్టులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కోరారు. మరిన్ని వివరములకు సెల్ నంబర్లు 9440925092, 9182095153లను సంప్రదించాలని కోరారు.

లారీ ఢీకొని యువకుడి మృతి

విశాలాంధ్ర-దర్శి: దర్శి మండలం బండి వెలిగండ్ల వద్ద బొప్పాయి మోటార్ సైకిల్ ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందాడు. లారీ డ్రైవర్ సంఘటనా స్థలంలో లారీని వదిలి పరారయ్యాడు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని దర్శి పోలీస్ స్టేషన్ చేర్చారు. ప్రభుత్వ వైద్యశాల్లో పోస్టుమార్టం నిమిత్తం ఉంచారు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులు స్థానిక గడియార స్తంభం వద్ద ధర్నా చేపట్టారు. బాధితులకి న్యాయం చేయాలని సంబంధిత దోషులను శిక్షించాలని వారిని తక్షణమే అరెస్టు చేయాలని ధర్నా చేపట్టారు. సిఐ రామకోటయ్య ఎస్సై రామకృష్ణ సమన్వయంతో కుటుంబ సభ్యులతో మాట్లాడి ధర్నాని విరమింపజేశారు. సంబంధిత డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి...రూ.42వేలు స్వాధీనం

విశాలాంధ్ర-మార్కాపురం: పోలీస్ స్టేషన్ ఇంఛార్జి సురానా అంకిత మహావిర్ (ట్రైని,ఐపీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని నికరంపల్లి గ్రామ పొలాలలో పేకాట శిబిరాల పై దాడులు నిర్వహించి 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారి వద్ద ఉన్న రూ 42,200 నగదు, 7 బైక్‌లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

పీహెచ్‌సీ తనిఖీ

విశాలాంధ్ర-దర్శి: దర్శి మండలం చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను వైద్య సేవలను డాక్టర్ని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి అందవలసిన మందులు వివరాలను తెలుసుకున్నారు. సిబ్బంది కొరత లేకుండా చూసుకోవాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-జరుగుమల్లి: ఖరీఫ్ వ్యవసాయ సీజన్ క్రింద పచ్చి రొట్ట విత్తనాలకు ఆర్బీకెలో రైతులకు పంపిణీ చేస్తున్నారని జరుగుమల్లి మండల వ్యవసాయధికారి యుగంధర్‌రెడ్డి మంగళవారం నాడు తెలిపారు. జనుమా 10 కేజీలి సబ్సిడీతో 420 రూ, జీలుగ 10 కేజీలు సబ్సిడీతో రూ.395 పిల్లి పెసర రూ.388 రూ, పొందవచ్చని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

నూతన ఆర్థిక విధానాలు దళితుల పాలిట శాపాలు

విశాలాంధ్ర-ఒంగోలు: నూతన ఆర్థిక విధానాలు దళితుల పాలిట శాపాలని, ఐక్యఉద్యమాలతోనే దళితుల అభివృద్ధి సాధ్యమని డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో కెవిపిఎస్ శిక్షణా తరగతులు మంగళవారం నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులలో పాల్గొన్న వి శ్రీనివాసరావు మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి విఘాతంకల్పిస్తూ దళితుల మీద ముస్లింల మీద దాడి చేస్తుందని రోజు రోజుకి బిజెపి నయవంచన పరిపాలన వలన ప్రజల మీద మరింత రెట్టింపు వేధింపులు జరుగుతున్నా యని, ఈ విషయాన్ని రాష్ట్రంలో ఉన్న అధికారం పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రెండు కూడా వ్యతిరేకించడంలో ఖండించడంలో ఎక్కడ సరైనటువంటి విధానం లేదని వారు తెలియజేశారు. ఈ రాష్ట్రంలో టీటీడీ ఉద్యోగాలలో ,సర్వ శిక్ష అభియాన్ వంటి పోస్టులనుయామకాలలోరూరల్ రిజర్వేషన్లు ఎక్కడ ప్రభుత్వం పాటించడం లేదని ఈ మధ్యకాలంలో ప్రకటించిన 1998 డిఎస్సీ అభ్యర్థులు విషయాల్లో కూడా ఈ విధంగానే అభ్యర్థులు నష్టపోయారని వారు తెలియజేశారు. నూతన ఆర్థిక విధానాలు దళితులు అనేటటువంటి అంశాన్ని లిప్రజాసంఘాల నాయకులు వి. రాంగోపాల్‌లి బోధించారు. 6% దళితులు ఉన్నారు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన దళితుల అక్షరాస్య శాతం జాతీయ సగటు కంటే దిగువ స్థాయిలో ఉన్నది. దళిత మహిళల్లో అక్షరాస్యతా శాతం 54 శాతానికి మించి లేదు. నూతన ఆర్థిక విధానాల వల్ల ఆహార భద్రతకు దళితులు దూరమవుతున్నారు. సామాజిక న్యాయానికి దూరమవుతున్నారు మరోవైపున కార్పొరేట్ల యొక్క కబంధహస్తాల్లో ప్రభుత్వ రంగాన్ని ఉంచుకుంటున్నది. ఇప్పటికీ కుల వివక్షత అంటరానితనం కొనసాగుతున్నది కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పచ్చి మతోన్మాద ఉలోన్మాదంతో ప్రజల మధ్య ఐక్యతను చీల్చేటి కుట్రలను వేగవంతం చేస్తున్నది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని గుర్తించకుండా మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెస్తున్నది. అన్ని వ్యవస్థలలో ఆర్ఎస్ఎస్ శక్తులను చొప్పించి అమలుకు ఒత్తిడి తెస్తున్నది. నూతన ఆర్థిక విధానాలు దళితులకు ఇతర సామాజిక తరగతులకు శాపంగా మారాయి వీటిని అధిగమించేందుకు సామాజిక తరగతులు ఐక్య ఉద్యమాల ద్వారానే ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక ఉద్యమాలను కలిపి చేస్తేనే దళితులకు రక్షణ ఉంటుంది అందుకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అగ్రభాగాన ఉండి కలిసి వచ్చే ఇతర సంఘాలను సమస్యల ప్రాతిపదికన కలిసి నడవాలని పిలుపునిచ్చారు క్లాసులలో ప్రిన్సిపాల్ ఎండి ఆనంద్ బాబు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఓ నల్లప్ప ఏ మాల్యాద్రి రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. రఘురామ్, నటరాజ్,రంగమ్మ తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాలలో వెలుగులు నింపడమే టీడీపీ లక్ష్యం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: పేదల జీవితాలలో వెలుగులు నింపి వారి భవిష్యత్తును తీర్చిదిద్దటమే టిడిపి మేనిఫెస్టో లక్ష్యం అని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన చైతన్య రథయాత్ర ఈ నెల 25న ఎర్రగొండపాలెం నియోజకవర్గం పెద్ద దోర్నాల మండలం చిన్న గుడిపాడు గ్రామానికి రానున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి. గూడూరి ఎరిక్షన్ బాబు పెద్ద దోర్నాల మండల టిడిపి నాయకులతో కలిసి చిన్న గుడిపాడు గ్రామాన్ని పర్యటించి రచ్చబండ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో తో మాట్లాడుతూ టిడిపి ఇన్చార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నదాత, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం, మహాశక్తి, యువగళము కార్యక్రమాలతో ఆదుకుంటామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఉచితముగా ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. రైతులకు అన్నదాత పథకం కింద 25 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చిన్న గుడిపాడు గ్రామములో ఈనెల 25న జరిగే చైతన్య రథయాత్రలో నాయకులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి వీరారెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, జడి లక్ష్మయ్య, న్యాయవాది వల్లభనేని కాశయ్య చౌదరి, దొడ్డ శేషాద్రి, దేసు. నాగేంద్రబాబు, గుండారెడ్డి వెంగళరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఈదర మల్లయ్య, ఎక్కంటి పోలిరెడ్డి, రమణారెడ్డి, షేక్ ఇస్మాయిల్ ,షేక్ రఫీ, షేక్ మౌలాలి, పఠాన్ ల్యాబ్ ఖాన్, భాష, వలి, చెంచయ్య, రమణారెడ్డి, పోలిరెడ్డి, తాతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితునికి అండగా నాయి బ్రాహ్మణ సంఘం

విశాలాంధ్ర-దర్శి: దర్శి పట్టణంలో ఇటీవల రియల్ వ్యాపారులు పేదల స్థలాలపై కన్ను వేసి వైసీపీ నాయకులతో కలిసి రియల్ వ్యాపారం చేస్తున్నారు. దర్శి సర్వే నెంబర్ 825/2లో 8.68 సెంట్ల భూమి ఉంది పూర్వీకులైన సిరిమల చిన్న శేషయ్య పెద్ద శాసలు చెందిన భూమి అందులో 1980-90 సంవత్సరాల్లో 2.ఎకరాల 80 సెంట్లు భూమిని విక్రయించారు. వారి మరణాంతరం వారి కుమారుడైన సిరిమల ఆంజనేయులు భూమి హక్కు దారులే ఉన్నారు. కానీ దర్శికి చెందిన రియల్ వ్యాపారులు కొంతమంది వారు కొనుగోలు చేసిన భూమి కాకుండా మిగతా భూమిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దీంతో మంగళవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. మా భూములు మాకు ఇప్పించాలని మా కడుపుని కొట్టవద్దని తాసిల్దారును అభ్యర్థించారు. విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. స్పందించిన తహసిల్దార్ కోర్టు పరిధిలో ఉన్న ఆ భూమిలో ప్రభుత్వ అధికారులతో బోర్డు ఏర్పాటు చేయిస్తామని కోర్టు ఉత్తర్వులు మేరకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నవరపు రవి దర్శి ప్రసాదు రామ్ బ్రహ్మం జిల్లెల్ల మోడీ పెద్దన్న ధర్నకోట ఎర్రయ్య పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక మరమ్మతులు షురూ

విశాలాంధ్ర-తర్లుపాడు: దుర్గంధం వెదజల్లుతూ పెద్ద పెద్ద గుంతలతో, చిల్ల చెట్ల పొదలతో అడవిని తలపిస్తు దర్శనమిస్తున్న హిందూ స్మశాన వాటికకు మరమ్మతులు చేపట్టేందుకు తర్లుపాడు మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కస్సెట్టి వెంకట జగన్ బాబు ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. గ్రామంలో హిందువులు మరణిస్తే వారికి దహన కార్యక్రమాలు చేసేందుకు ఆ శ్మశాన వాటికకు తీసుకుని వెళ్లాలంటే ప్రజలకు నరకప్రాయంగా ఉండేది. అలాంటి దుర్భరమైన పరిస్థితిని గమనించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కసెట్టి వెంకట జగన్ బాబు రూ.20వేల విరాళంతో, ఆర్యవైశ్యుల అందరి సహకారంతో 110 ట్రిప్పుల మట్టిని తరలించి స్మశాన వాటికలో ఉన్న గుంతలన్నింటిని డోజర్ తో చదును చేయడం, ముందుగా జెసిబితో ముళ్ళ పొదలను తొలగించడంలాంటి పనులు చేయడంతో సుమారు 55 వేల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం స్పందించిస్మశాన వాటికకు చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తే స్మశాన వాటిక ఎలాంటి దురాక్రమణలకు గురి కాకుండా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దొచ్చని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

టీడీపీ చైతన్య యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నియోజకవర్గం లోని కొత్తపట్నం మం డలం పల్లెపాలెం గ్రామం నందు బుధవారం నిర్వ హించే భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథ యాత్ర పేరుతో రచ్చబండ మరియు పల్లెనిద్ర కార్యక్రమాలను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు పిలుపునిచ్చారు. మంగళవారం జనార్దన్ ఒంగోలు నగర, మండల నాయకులతో పార్టీ కార్యాలయం నందు మరియు కొత్తపట్నం మండల నాయుకులతో కే పల్లెపాలెం గ్రామం నందు సమా వేశం ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని శ్రేణులను కోరారు. టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్

విశాలాంధ్ర-తర్లుపాడు: ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేద బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పోతలపాడు గ్రామపంచాయతీలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. ముందుగా గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు ఆయనకు నీరాజనాలు పట్టారు. ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, గ్రామ సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో ఎస్ నరసింహులు, మండల స్థాయి అధికారులు, గాయం బొ ర్ర రెడ్డి, మండల వైస్సార్సీపీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల వైఎస్ఆర్పిపి సీనియర్ నాయకుడు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్పిపి నాయకులు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సారా, అక్రమమద్యం, డ్రగ్స్ కట్టడికి రోజూ దాడులు

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలో నాటుసారా, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాల విక్రయం, సరఫరాలపై తదితర అంశాలపై జిల్లా పోలీసు కార్యాలయంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో జిల్లా ఎస్పీ మల్లికగర్గ్ సమీక్షా సమా వేశం నిర్వహించారు. సెబ్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన గంజాయి, అక్రమ మద్యం, ఇసుక మరియు ఇతర కేసులను సమీక్షించి ఆయా కేసుల దర్యాప్తు, పురోగతిపై ఆరా తీసి వారికి పలు సూచనలు మరియు సలహాలు తెలియచేసారు. డ్రగ్ పెడ్లర్స్ కు లింకై ఉన్న నిందితులను, మాదకద్రవ్యాలని సేవించే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, పాత ముద్దాయిలను బైండోవర్ చెయ్యాలని, జిల్లాలో గంజాయి రవాణా చేసినా, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-మార్కాపురం: సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు, మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ట్రైనింగ్ ఐపీఎస్ ఆఫీసర్ సురనా అంకిత మహావీర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ ఆదేశాల మేరకు సీఐ ఎం భీమనాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని రాయవరం గ్రామంలో సైబర్ నేరాలు ు జాగ్రత్తలు అనే అంశంపై ప్రజలకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అంకిత్ మహావీర్ మాట్లాడుతూ ఏమాత్రం కష్టపడకుండా ఈజీ మార్గంలో డబ్బు సంపాదన ధ్యేయంగా కొంతమంది సైబర్ నేరాగాళ్లు అమాయక ప్రజలకు మయా మాటలు చెప్పి వారి వద్ద నుండి నగదును క్షణాల్లో లాగేస్తున్నారని అన్నారు. అందువల్ల అపరిచిత వ్యక్తులు నుండి మీ బ్యాంకు వివరాల గురించి గాని, అలాగే మొబైల్ ఫోన్ లకు సమాచారం పంపించామని కావున ఓటిపి నెంబరు చెప్పాలని అపరిచిత వ్యక్తుల నుండి కాల్స్ వస్తే వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని, అదే సందర్భంలో అటువంటి వ్యక్తుల గురించి పోలీస్ శాఖకు సమాచారం అందించాలని తెలిపారు. రూరల్ ఎస్సై ఆర్ సుమన్, పంచాయతీ సర్పంచ్ కె. భాగ్యలక్ష్మి కోటయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వైద్యరంగానికి అధిక ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీని వాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఒంగోలు మండలం కరవది గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రూ.1.18 కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించామన్నారు. పూర్తి మౌలిక సదు పాయాల కోసం మరో రూ.80 లక్షలు అవసరమవుతున్నాయని వైద్యాధి కారులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ నగదును కూడా వెంటనే మంజూరు చేయించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చొరవ తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. కరవది చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు ఏ చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నా ఒంగోలు వెళ్లే అవసరం లేకుండా అన్ని సదుపాయాలతో ఈ ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి రాజ్యలక్ష్మి, బర్సీ టి.సి. నుండి రవి, ఎం.పి.పి. పి.మల్లిఖార్జున్‌రెడ్డి, ఎం.పి.డి.ఓ. పి. అవత, తహశీల్దార్ పి.మురళి, ఈ.ఓ.పి.ఆర్.డి, ఎం.వెంకట రమణమ్మ, పి.ఎ.పి.ఎస్. అధ్యక్షులు వాకా వెంకట కృష్ణా- రెడ్డి, సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, ఎం.పి.టి.సి.లు మన్నే శ్రీనివాసరావు, గద్దల కోమలి, స్థానిక వైద్యాధికారులు ఎస్. వాణి, సుందర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించాలి

విశాలాంధ్ర-పామూరు: ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించుటకు సరియైన పత్రాలను సకాలంలో ఇచ్చుటకు వాలంటీర్స్ సచివాలయ సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నుచ్చు పొద, ఇనిమెర్ల, లక్ష్మీ నరసాపురం, మోపాడు, తూర్పు కట్ట కింద పల్లి, పామూరు1 ,2,3,4 మరియు దూబగుంట గ్రామ సచివాలయ సిబ్బందికి మరియు వాలంటీర్లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిహెచ్ నాగార్జునరెడ్డి, తహసిల్దార్ ఈఓఆర్డి వి బ్రహ్మానందరెడ్డి పామూరు ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, టీం సభ్యులైన ఆర్ఐ మల్లికార్జునరావు, సీనియర్ సహాయకులు కే టీవీ నరసింహారావు, జూనియర్ సహాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కొర్రలు పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు: మండలంలోని కొత్తపల్లి రైతు భరోసా కేంద్రం నందు చిరుధాన్యాలైన కొర్రలను వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ మంగళవారం పంపిణీ చేశారు. కొర్రలు ఆహారంగా తీసుకోవడం వలన షుగరు, బిపి, గుండె జబ్బులు లాంటివి అదుపులో ఉండాలంటే ఈ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్, విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుభాని మరియు రైతులు పాల్గొన్నారు.

విత్తనాల దుకాణాల్లో తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: దోర్నాల మండలంలోని విత్తనాల దుకాణాలను అంతర్గత తనిఖీలో భాగంగా మార్కా పురం సహాయ వ్యవసాయ సంచాల కులు సిహెచ్ రమాదేవి మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాపులలో స్టాక్ బిల్లులను, స్టాక్ బోర్డులను, లైసెన్సులను, స్టాక్ బిల్లులను, తనిఖీ చేయడం జరిగింది. రైతులకు విత్తనాలు అమ్మిన పిదప రశీదులు ఇవ్వాలని, ఎమ్మార్పీ ధరలకన్న లోబడే అమ్మాలని దుకాణదారులు తెలియజేయడం జరిగింది. అలాగే సోర్స్ ఆఫ్ సప్లై లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దు అని అలా తీసుకున్న డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెపడం జరిగింది. మండల వ్యసాయ అధికారి డి జవహర్‌లాల్ నాయక్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్న ఆణిముత్యాలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఇందిరా సుహాసిని ఆధ్వర్యంలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి గుర్రం పెద్దిరాజు పాల్గొన్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయాల జిల్లా టాపర్ నిలచిన వేశపోగు ప్రవళికను అభినందించి కస్తూర్బా గాంధీ విద్యాలయ ప్రథమ బహుమతి విజేతలైన వేశపోగు ప్రవళిక రూ.3000,ద్వితీయ బహుమతి విజేత అయిన గుంటి మీనకు రూ.2000, తృతీయ బహుమతి విజేత వేశపోగు సంధ్య కు రూ.1000 ముఖ్య అతిథులు గుర్రం పెద్దిరాజు చేతులమీదుగా మెడల్, నగదు బహుమతి, ప్రశంసాపత్రములను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-త్రిపురాంతకం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. త్రిపురాంతకం మండల కేంద్రంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభ కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముందుగా త్రిపురాంతకం మండల కేంద్రంలో వున్న ముస్లీం సోదరుల షాదీఖానా ప్రహరీ, మంచినీటి బోరు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ షాదిఖాన ప్రారంభ పనులు మంత్రి సురేష్ తన సొంత నిధులను వెచ్చించారు. అనంతరం ముస్లీం సోదరులు ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ పొన్న వెంకటలక్ష్మీ, యంపిపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సుశీల వెంకట పిచ్చయ్య, మాజీ ఎంపిపి ఆళ్ళ అంజిరెడ్డి, మండల కన్వీనర్ పోలిరెడ్డి, ఎల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి నక్క రామారావు, తాసిల్దార్ కిరణ్, ఏఓ నీరజా, యంపిడిఓ సాంబశివరావు, మరికొందరు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

కాపుల్ని ముంచిన పద్మనాభం

విశాలాంధ్ర-ఒంగోలు: మూడు సంవత్సరాల క్రితం కాపుల ఉద్యమం నుండి తప్పుకుని, కాడి వదిలేసిన ముద్రగడ కాపుల్ని నిండా ముంచారని కాపు సంక్షేమ సేన ప్రకాశం, బాపట్ల, నెల్లూరు జిల్లాల కోఆర్డినేటర్ రాయిని రమేష్ బాబు విమర్శించారు. అలాంటి పద్మనాభానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. నాలుగేళ్ల నుంచి కాపులకు కార్పొరేషన్ లేదు, విదేశీ విద్యా దీవెనలేదు అప్పుడు ఏమైపోయావు కాపు ఉద్యమనేతవా వైసీపీ ఉద్యమ నేతవా అని నేను ప్రశ్నిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అధ్యక్షులు మేడిశెట్టి సుబ్బారావు పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాసరావు యువసేన అధ్యక్షులు జొన్న వెంకట్.మహిళా అధ్యక్షురాలు కోసూరి శిరీషా తదితర నేతలు పాల్గొన్నారు.

చిరుధాన్యాల పంపిణీ

విశాలాంధ్ర-కొమరోలు: మండలం లోని రాజుపాలెం రైతు భరోసా కేంద్రం పరిధిలో గల పొట్టిరెడ్డిపల్లి గ్రామములో చిరుధాన్యాలైన కొర్రలు మినికిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. మండల వ్యవసాయా ధికారి కె.రాజశ్రీ పాల్గొన్నారు. మానవుని ఆరోగ్యమే ధ్యేయంగా భావించి ప్రస్తుతం వస్తున్న ఆరోగ్య సమస్యలకు చిరుధాన్యాల సాగు తప్పనిసరి అని తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కె. హనుమంతరెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల సమస్యల పరిష్కారానికి తరలిరండి

విశాలాంధ్ర-పీసీపల్లి: ఈ నెల 23న వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో పీసీ పల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ధర్నా నిర్వ హించబడుతుందని ఉపాధి పనుల సమస్యల పరిష్కారానికి విశేషంగా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం పిలుపునిచ్చింది. ఇప్పటివరకు ఉన్న కనీస సౌకర్యాలు అన్నిటిని రద్దుచేసి పనులకు రాకుండా కేంద్రం అడ్డుపడుతున్నదని దేశవ్యాప్తంగా కూలీలు చేసే పోరాటాలతోనే ఈ చట్టాన్ని కాపాడుకోవాలని ఆరోపించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బడుగు వెంకటేశ్వర్లు బడుగు జనార్దన్ అత్యాల ఇసాక్ ఏడుకొండలు కృష్ణారెడ్డి నూక తోటి గోపి గువ్వల బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో లాభసాటిగా వ్యవసాయం

విశాలాంధ్ర-తాళ్లూరు: భూసార పరీక్షలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మరల్చు కోవచ్చని మండల ఏఓ బి ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా మంగళ వారం ఆయన దోసకాయలపాడు, బెల్లంకొండ వారి పాలెం, తోట వెంగన్నపాలెం గ్రామాలలో మట్టి నమూనాలను సేకరించారు. భార్గవి, రైతులు పాల్గొన్నారు.